


# డ్రగ్స్ నియంత్రణపై కెమిస్టులు, మెడికల్ షాప్ యజమానులకు అవగాహన

-ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించరాదని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ హెచ్చరిక

-డ్రగ్స్, గంజాయి, కల్తీ కల్లు నియంత్రణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం

8




ఆదివారం 12-4-2026 పేజీలు : 11

## వైద్యులు సూచించిన విధంగా మాత్రమే మందులు విక్రయించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**మంచిర్యాల, 11, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** వివిధ వ్యాధుల నియంత్రణకు వైద్యులు సూచించిన విధంగా మాత్రమే మందుల దుకాణాల నిర్వాహకులు మందులు విక్రయించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని డ్రగ్స్ ఇన్స్పెక్టర్ చందన, ఈగల్ ఫోర్స్ సి.ఐ. రవికుమార్, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు చంద్రశేఖర్, సుధాకర్‌లతో కలిసి జెండా ఊపి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మందుల దుకాణాల నిర్వాహకులు వైద్యులు ఇచ్చిన ప్రిస్క్రిప్షన్ ప్రకారం మాత్రమే ప్రజలకు మందులను విక్రయించాలని సూచించారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా నిష్ణాతులైన వైద్యుల సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా మందులు, సిరపులు వినియోగించకుండా తప్పనిసరిగా వైద్యులను సంప్రదించి వారి సూచన మేరకు మాత్రమే వినియోగించాలని హెచ్చరించారు.

మిగతా 3లో...

## మాదకద్రవ్యాల నియంత్రణ

# సమాజ బాధ్యత

జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 11, (ప్రజా జ్యోతి):** మాదక ద్రవ్యాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జి ల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక ఆరోగ్య వారోత్సవాలలో భా గంగా శనివారం జిల్లా కేంద్రం లో ఔషధ నియంత్రణ, హ్యాబి ట్ ఫార్మింగ్ డ్రగ్స్ వినియోగం పై స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుండి రిమ్స్ ఆడిటో రియం వరకు నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించి పాల్గొన్నారు.అనంతరం రిమ్స్ ఆడిటోరియంలో ఏర్పాటు చే సిన సదస్సులో కలెక్టర్ మాట్లా డుతూ, సమాజంలో డ్రగ్స్ ని యంత్రణ అత్యంత ముఖ్యమై న అంశమని...

మిగతా 11లో...




## మట్టి అక్రమ రవాణాకు కాంగ్రెస్ పార్టీకి ప్రమేయం లేదు

**తాండూర్: ఏప్రిల్ 11 ప్రజాజ్యోతి:** తాండూర్ మండలంలోని పలు చెరువుల్లో గత కొన్ని రోజులుగా మట్టి అక్రమ తరలింపులో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి ప్రమేయం లేదని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు గట్టు మురళీధర్ రావు, తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి ఈసాలు స్పష్టం చేశారు.

మిగతా 4లో...

# కలెక్టర్ కార్యాలయంలో పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

## బడుగుల అభ్యున్నతికి పూలే స్ఫూర్తి అవసరం: శ్యామ్ నాయక్



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతిః** దేశంలో సామాజిక విప్లవానికి బాటలు వేసిన గొప్ప దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ కొనియాడారు. శనివారం కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పూలే 200వ జయంతి వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి శ్యామ్ నాయక్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయం కోసం పూలే పెద్ద ఎత్తున పోరాటం చేసి, బడుగు బలహీన వర్గాలకు దిశానిర్దేశం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. మహిళా విద్య, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. పూలే ఆశయాలను నెరవేర్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ మరియు ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ పూలే స్ఫూర్తితో వెనుకబడిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా నిలదొక్కుకుని సమాజంలో ఆత్మగౌరవంతో బతికేలా చూడటమే పూలేకు నిజమైన నివాళి అని శ్యామ్ నాయక్ ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**మంచిర్యాల, 11, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆస్పిరెంట్ అకాడమీ ప్రాంగణంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పార్టీ నాయకులు కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, విద్యా విస్తరణ కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. విద్యార్థులు మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ కాదాసి రవీందర్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, ఈసీ మెంబర్ ఎండీ మాతిన్ ఖాన్, నాయకులు నాగుల కిరణ్ బాబు, అడ్వకేట్ నటేశ్వర్, ముత్యం నిహార్ వర్మ, మందమర్రి పట్టణ అధ్యక్షుడు గాజుల శంకర్, నాయకులు ఆయిల్లా లక్ష్మణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వంకై మహాత్మా జ్యోతిబాపూలే చేసిన కృషి చిరస్మరణీయం

## - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య



**మంచిర్యాల, 11,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** సామాజిక న్యాయం, విద్యా విస్తరణ, సమానత్వం కోసం మహాత్మా జ్యోతిబాపూలే చేసిన కృషి చిరస్మరణీయమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకుని శనివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, వివిధ శాఖల అధికారులు, బి.సి. సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పేదలు, మహిళలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి జ్యోతిబాపూలే అందించిన సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజంలో సమానత్వం, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, బి.సి. సంఘాల ప్రతినిధులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల పెన్నిధి



**మంచిర్యాలరూరల్ ఏప్రిల్11(ప్రజాజ్యోతి):** బెల్లంపల్లి నియోజకవర్గంలోని పోచమ్మ గడ్డ వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు అర్పిస్తూ బహుజన సమాజ్ పార్టీ నాయకులు ఘనంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం సామాజిక న్యాయం,సమానత్వం కోసం మహాత్మ పూలే చేసిన సేవలను స్మరించుకుంటూ జరిగింది. ఈ సందర్భంగా బిఎస్పి బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దాగం శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడింది. మహాత్మ పూలే సామాజిక మార్పుకు దారి చూపిన మహానీయుడని, బహుజన సమాజానికి విద్యా అవకాశాలు కల్పించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని నాయకులు పేర్కొన్నారు. సమాజంలోని వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ఆయన ఆలోచనలు ఇప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు బి. సంతోష్ గారు,గోవింద్ రాజు (ఫోర్త్ వార్డ్),ఎండీ షఫీ, గోలేటి నారాయణ తదితరులు పాల్గొన్నారు. నాయకులు కలిసి పూలమాలలు అర్పించి మహాత్మ పూలే సేవలను కొనియాడారు. ఈసందర్భంగా బహుజన సమాజ్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే చూపిన సమానత్వ మార్గంలో నడుస్తూ సామాజిక న్యాయం సాధించేందుకు కట్టుబడి ఉంటామని తెలిపారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

# ఎస్టీపీపీలో ఘనంగా పూలే జయంతి

**-కులవ్యవస్థ పై యుద్ధం చేసిన మహానేతకు ఘన నివాళులు**

**-సమాజాన్ని మేల్కొల్పిన పూలే మార్గం ఇప్పటికీ మార్గదర్శకమే**

**- ఈడీ చిరంజీవి**



**జైపూర్, ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి :**జైపూర్ మండలంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు జోష్‌తో సాగాయి,యాజమాన్యం ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమం అధికారుల, ఉద్యోగుల పాల్గొనడంతో సందడిగా మారింది. ఓపెన్ ఆడిటోరియంలో జరిగిన వేడుకల్లో ఎస్టీపీపీ ఈడీ సి.హెచ్. చిరంజీవి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించగా అనంతరం అధికారులు ఉద్యోగులు కూడా ఘనంగా నివాళులర్పించారు. జయంతి సందర్భంగా ఈడీ జీఎంలు కలిసి కేక్ కట్ చేయడం కార్యక్రమానికి మరింత ఆకర్షణ తెచ్చింది. అణగారిన వర్గాల కోసం పోరాడిన అసలైన యోధుడు పూలే అని ఈడీ చిరంజీవి స్పష్టం చేశారు. సావిత్రిబాయితో కలిసి బాలికల విద్యకు శ్రీకారం చుట్టి సమాజాన్ని కదిలించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. కులవ్యవస్థ, మూఢనమ్మకాలపై సత్యశోధక్ సమాజ్ ద్వారా పూలే నడిపిన పోరాటం ఇప్పటికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. వితంతు పునర్వివాహాలకు మద్దతు, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా నిలిచిన ధైర్యం, అస్పృశ్యత నిర్మూలన కోసం చేసిన పోరాటం పూలే విశిష్టత అని తెలిపారు. గులాంగిరి షెత్కర్యాంచ అసూడ్ వంటి రచనలతో సమాజంలోని దురాచారాలను ఎండగట్టారని గుర్తుచేశారు. రైతులు, కార్మికుల బాధలను ప్రపంచానికి తెలియజేసేందుకు దీనబంధు పత్రికను ప్రారంభించడం ఆయన దూరదృష్టికి నిదర్శనమని అన్నారు. జయంతి వేడుకల్లో భాగంగా నిర్వహించిన క్విజ్ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జీఎం ఎం. నరసింహారావు,జీఎం మదన్మోహన్, ఏఐటీయూసీ ప్రతినిధి సత్యనారాయణ,సీఎంఓఏఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ పంతులా,ప్లాంట్ హెడ్ అఖిల్ కపూర్,డీజీఎం కిరణ్ బాబు,బీసీ లైజన్ ఆఫీసర్ వీరబ్రహ్మం,మెరుగు రాకేష్,విజయ్ కుమార్, జనగామ శ్రీనివాస్,బానోతు రాము తదితరులు పాల్గొన్నారు.

# గుండి గ్రామంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు

### పూలే ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 11 ప్రజా జ్యోతిః**
ఆసిఫాబాద్ మండలంలోని గుండి గ్రామంలో మాలి సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గుండి గ్రామ పటేల్ రాజు పటేల్, కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ సెండే దత్తు, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు విజ్జు బాయి, మారుతి, ఏఎంసీ డైరెక్టర్ మోర్లే విశ్వనాథ్ పాల్గొన్నారు. అలాగే మాలి సంఘం నాయకులు మోర్లే పాండు, మొండి, ఆబాజీతో పాటు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శంకర్, మోర్లే సందీప్, సెండే కార్తీక్, ఒమాజీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు పూలే గారి ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో సమానత్వం, విద్యాభివృద్ధి కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు.



# లక్సెట్టిపేటను ఎస్సీ నియోజకవర్గం చేయాలి




**దండేపల్లి ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి):**
నూతన నియోజకవర్గాల పునర్విభజనలో లక్సెట్టిపేటను ఎస్సీ రిజర్వ్‌డ్‌గా ప్రకటించాలని ఎస్సీ సాధన సమితి చైర్మన్ సాయిని ప్రసాద్ నేత డిమాండ్ చేశారు. శనివారం దండేపల్లిలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయంగా, సామాజికంగా వెనుకబడిన ఈ ప్రాంతానికి న్యాయం జరగాలంటే రిజర్వేషన్ అవసరమని పేర్కొన్నారు. త్వరలోనే అన్ని వర్గాలను కలుపుకొని ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో సాధన సమితి కన్వీనర్ కొల్లూరి రవికుమార్, నాయకులు దార శేఖర్, గూడా నిఖిల్,దుర్గం వినోద్,శతరాజీ పున్నం, సంతపురి రవితేజ, సంతపురి కిషోర్ ,సంతపురి శ్రవణ్, చిలుక సతీష్, దూడ మహేందర్,అక్కలసురేష్,జాడి రాజ్ కుమార్, వినయ్ రాజ్,సంతాపురి వెంకటేష్ గొల్లపెల్లి సురేష్, సింగం రమేష్, మునిమడుగుగంగన్న, అంజి,మొకానపెల్లి సతీష్, కుశనపెల్లి శ్రవణ్,చెప్పాలా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల పరిశీలన

**బోథ్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):**బోథ్ గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో ఎల్ రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎన్ ఎం ఎం ఎస్‌యాప్ లో నమోదు గురించి వివరించినట్లుగా తెలిపారు. అనంతరం ఆయన పలు సూచనలు సలహాలను సూచించారు. ముఖ్యంగా కూలీలు కచ్చితంగా నాలుగు గంటలు పనిచేయాలని తెలిపారు. ఉదయం 6 గంటలకే పనికి హాజరై 10 గంటల వరకు వెళ్లాలని సూచించారు. రెండు సార్లు ఫోటోలు తీసిన తర్వాతనే వెళ్లాలని కోరారు. అలాగే పనులను కొలతల ప్రకారం నాణ్యంగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఏ రాజశేఖర్, మేట్లు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.



# లివ్ ఫర్ క్రైస్ట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం ముగింపు

### సీఐ చేతుల మీదుగా ఉపాధ్యాయులకు బోధనా సామగ్రి అందజేత

**ఆసిఫాబాద్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి :**
ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జనకాపూర్ నెగెవ్ అగాపే చర్చిలో "లివ్ ఫర్ క్రైస్ట్ మినిస్ట్రీస్" (గోదావరిఖని) ఎన్జీవో ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు నిర్వహించిన వయోజన విద్య ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. ఈ శిక్షణ ముగింపు సందర్భంగా ఆసిఫాబాద్ సీఐ బాలాజీ వరప్రసాద్ శిక్షణ పొందిన 20 మంది ఉపాధ్యాయులకు వైట్ బోర్డులు, పలకలు, పెన్సిల్స్, రిజిస్టర్లు, సిలబస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నాల నారాయణ, బి. జయరాజు, సంస్థ అధ్యక్షులు కాశీపేట స్వామిదాస్, కాసిపేట లింగయ్య, జాన్, అశోక్, శకుంతల, అరుణ్ కుమార్, రిచర్డ్, సుధాకర్, శీల, శారద తదితరులు పాల్గొన్నారు.



# వైద్యులు సూచించిన విధంగా మాత్రమే మందులు విక్రయించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్









**మంచిర్యాల, 11, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**
వివిధ వ్యాధుల నియంత్రణకు వైద్యులు సూచించిన విధంగా మాత్రమే మందుల దుకాణాల నిర్వాహకులు మందులు విక్రయించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని డ్రగ్స్ ఇన్స్పెక్టర్ చందన, ఈగల్ ఫోర్స్ సి.ఐ. రవికుమార్, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు చంద్రశేఖర్, సుధాకర్‌లతో కలిసి జెండా ఊపి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మందుల దుకాణాల నిర్వాహకులు వైద్యులు ఇచ్చిన ప్రిస్క్రిప్షన్ ప్రకారం మాత్రమే ప్రజలకు మందులను విక్రయించాలని సూచించారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా నిష్ణాతులైన వైద్యుల సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా మందులు, సిరపులు వినియోగించకుండా తప్పనిసరిగా వైద్యులను సంప్రదించి వారి సూచన మేరకు మాత్రమే వినియోగించాలని హెచ్చరించారు. నార్కోటిక్ మరియు నిషేధిత డ్రగ్స్ విక్రయం, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సరైన ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎలాంటి మందులను విక్రయించకూడదని, మందుల షాపుల నిర్వాహకులు అవసరమైన అర్హతలు, అనుమతులు కలిగి ఉండాలని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక ప్రభుత్వ ఆసుపత్రిలో 7 పడకలతో ఏర్పాటు చేసిన డ్రగ్స్ డి-అడిక్షన్ సెంటర్‌ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, ఆసుపత్రి పర్యవేక్షకులు వేదవ్యాస్, ఆర్ఎంఓ భీష్మ తదితరులతో కలిసి ప్రారంభించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారిని సాధారణ స్థితికి తీసుకురావడంలో ఈ కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలల విద్యార్థులకు మత్తు పదార్థాలు, మద్యం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు, అధ్యాపకులు విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను గమనించి అవసరమైతే డి-అడిక్షన్ సెంటర్‌కు తీసుకురావాలని సూచించారు. డ్రగ్స్ నియంత్రణలో భాగంగా మత్తు పదార్థాల రవాణా, విక్రయాలపై సమాచారం అందించేందుకు 14416, 1908 హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించవచ్చని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులతో మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా. సునీల్ కుమార్, డా. కిరణ్ కుమార్, నర్సింగ్ అధికారులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సంస్కర్త పూలే జయంతి వేడుకలు నిర్వహణ

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 11 ప్రజా జ్యోతిః**
చిన్న బెండారా గ్రామంలో సామాజిక విప్లవానికి ప్రతీకగా నిలిచిన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహనీయుడికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పటేల్ ఠాక్రే అన్నారావు, ఉప సర్పంచ్ మొహర్లే రమేష్, ఎస్ఎంసి చైర్మన్ మొహర్లే నందేవ్ పాల్గొన్నారు. వారు ఫూలే గారి సేవలను స్మరించుకుంటూ, సమాజంలో సమానత్వం, విద్యాభివృద్ధి కోసం ఆయన చేసిన కృషిని వివరించారు. గ్రామ ప్రజల సమిష్టి సహకారంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని మాలి సంఘం నాయకులు తెలిపారు.



# మహిళల అభ్యున్నతికి, స్త్రీ విద్యావ్యాప్తి, బాల్య వివాహాలు నిర్మూలనకు కృషి చేసిన ఆదర్శ పురుషుడు జ్యోతిబా పూలే

### - ఐకే - ఐకే-1ఏ గనుల వద్ద ఘనంగా జ్యోతీబా పూలే జయంతి వేడుకలు




**మంచిర్యాల, 11, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** ఐకే ఓసీ - ఐకే-1ఏ గనులలో మహాత్మా జ్యోతీబా పూలే 199వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతీబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఐకే గ్రూప్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎ.వి. రెడ్డి మాట్లాడుతూ, జ్యోతీబా పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళల అభ్యున్నతి, స్త్రీ విద్యావ్యాప్తి, బాల్య వివాహాల నిర్మూలన, వితంతు వివాహాల ప్రోత్సాహం వంటి అంశాల్లో దాదాపు రెండు శతాబ్దాల క్రితమే జ్యోతీబా పూలే విశేష కృషి చేశారని తెలిపారు. అందువల్లే ఆయన మహాత్ముడిగా చరిత్రలో చిరస్థాయిగానిలిచారన్నారు. సమాజంలో నెలకొన్న అసమానతలు, దురాచారాలను రూపుమాపేందుకు ఆయన చేసిన పోరాటం అందరికీ ఆదర్శమని అన్నారు. జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# మట్టి అక్రమ రవాణాకు కాంగ్రెస్ పార్టీకి ప్రమేయం లేదు



**తాండూర్: ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):** తాండూర్ మండలంలోని పలు చెరువుల్లో గత కొన్ని రోజులుగా మట్టి అక్రమ తరలింపులో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి ప్రమేయం లేదని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు గట్టు మురళీధర్ రావు, తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి ఈసా లు స్పష్టం చేశారు. వివిధ దినపత్రికల్లో శనివారం రోజున ప్రచురితమైన వార్తా కథనాల్లో యదేచ్ఛగా మట్టి అక్రమ రవాణా లో మండల అధికార పార్టీ నాయకుల అండదండలు ఉన్నాయని ఆరోపణల నేపథ్యంలో తాండూర్ మండల కేంద్రంలో నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీలోని ఒక్క నాయకుడు మట్టి అక్రమ రవాణా దందాలో ప్రమేయము ఉంటే తమకు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఇలాంటి అక్రమ రవాణా దందాలను తాము ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమన్నారు. మట్టి అక్రమ రవాణా దందా విషయంపై తాము చెరువుల వద్దకు వెళ్లి పరిశీలించడం జరిగిందన్నారు. ఇలాంటి వాటిని తమ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఎప్పుడు సమర్థించడని, కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సంవత్సరాల అనుభవం ఉందని ఇలాంటి వాటిని కాంగ్రెస్ పార్టీకి ఆపాదించడం సరికాదన్నారు. అలాగే ఇట్టి విషయంపై సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకునేలా తీసుకునేలా బెల్లంపల్లి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్తామన్నారు. మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాల్లో లబ్ధిదారులకు పథకాలు అందేలా తమ వంతుగా కృషి చేస్తామని, లబ్ధిదారుల ఎంపికలో కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకునేలా తాము ముందుంటామన్నారు. ఈ సమావేశంలో ఐఎన్టియుసి బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షులు పేరం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుట్ట శ్రీనివాస్, జిలుకర శంకర్, దుర్గం మహేందర్, అయ్యన్ టి యు సి నాయకులు మసాడి నారాయణ, భాస్కర చారి తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి

### - కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ




**మంచిర్యాల, 11, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** మహాత్మ జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని మంచిర్యాల జిల్లా తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ అన్నారు. శనివారం కళాశాలలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, విద్యా వ్యాప్తికి జ్యోతిరావు పూలే చేసిన కృషి అపారమని కొనియాడారు. విద్యార్థులు ఆయన చూపిన మార్గాన్ని అనుసరించి విద్యాభివృద్ధితో పాటు సామాజిక బాధ్యతను కూడా గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని హిస్టరీ విభాగాధిపతి ఎస్. సత్యారాణి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కె. రజిత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. అనూష, అధ్యాపకులు డాక్టర్ ఎం. జ్యోతి, బి. నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# పూలే ఆశయాలకు కట్టుబడి పనిచేయాలి

### రమేష్ రూపునర్



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ చైర్మన్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్ రూపునర్, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ కుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్నులే మెంగాజీ, బీసీ జేఏసీ వైస్ చైర్మన్ పొన్న రమేష్, బీసీ మండల నాయకుడు సిరికొండ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ రూపునర్ మాట్లాడుతూ పూలే గారి ఆశయాలకు కట్టుబడి ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో సమానత్వం సాధనకు, బీసీ వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు.


# శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి బీసీ, ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

### - గనులు, కార్యాలయాల్లో జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు

**మంచిర్యాల, 11 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి బీసీ, ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఏరియాలోని అన్ని గనులు, కార్యాలయాల్లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మహనీయ సామాజిక సంస్కర్త, విద్యా ప్రబోధకుడు, సమానత్వ సాధకుడు అయిన జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని ప్రతి మైన్, విభాగంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. బీసీ పిట్ సెక్రటరీలు, కన్వీనర్ల ఆధ్వర్యంలో కార్యక్రమాల నిర్వహణకు బాధ్యులను నియమించి విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ మైన్స్ మరియు విభాగాల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్నవారిలో ఎస్ అండ్ పీసీ వద్ద కొల్లూరి మల్లేష్, ఎస్ఆర్పీ-1లో శ్రీనివాస్, కొమురయ్య, ఎస్ఆర్పీ-3లో ముస్కె సమ్మన్న, రమేష్, ఐకేఓసీపీ వద్ద కొట్టె శ్రీకాంత్, ఐకే-1ఏలో గొర్ల సంతోష్, ఆర్కేఎన్టీ వద్ద కొట్టె రమేష్, వెంగల కుమారస్వామి, ఆకుల లక్ష్మన్, సంపత్ పటేల్, ఆర్కే-7లో పేరం రమేష్, కొత్తపల్లి రవీందర్, ఆర్కే-8 డిస్పెన్సరీలో బి. మారుతి, బద్రి బుచ్చయ్య, ఏడబ్ల్యూఎస్ వద్ద బి. మారుతి, ఆర్కే-5లో బద్రి బుచ్చయ్య, సీహెచ్పీ వద్ద పెట్టం లక్ష్మన్, ఏరియా స్టోర్స్‌లో కొల్లూరి మల్లేష్, జీఎం కార్యాలయంలో శ్రీనివాస్, నాగేశ్వరరావు, ఎస్ఆర్పీ ఓసీపీ వద్ద చంద్ర మోహన్, రఘురామ్, ఎంవీటీసీ వద్ద కమ్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించిన కేంద్ర కార్యక్రమంలో జీఎం, ఎస్ఓటూ జీఎం, బీసీ లైజన్ ఆఫీసర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో బీసీ పిట్ సెక్రటరీలు, ఉద్యోగులు, యాజమాన్య ప్రతినిధులు, ముఖ్య అతిథులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే గారు సమానత్వం, విద్యా వ్యాప్తి, మహిళా సాధికారత, సామాజిక న్యాయం కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు. వారి ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.



## నవ దంపతులను ఆశీర్వదించిన ఎంపీ నగేశ్



**నేరడిగొండ, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):**
నేరడిగొండ మండల కేంద్రానికి చెందిన తంగేడిపెల్లి చంద్రశేఖర్ వివాహ వేడుక శనివారం వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడెం నగేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వివాహ వేడుకలో ఎంపీతో పాటు బిజెపి నేరడిగొండ మండల అధ్యక్షులు ఆకుల రాజశేఖర్, బిజెపి జిల్లా కార్యదర్శి గాదె శంకర్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటిపల్లి రాజు, మాజీ దక్షిణ మధ్య రైల్వే బోర్డు మెంబర్ జివి రమణ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల ఉపాధ్యక్షులు ఆడెపు రమేష్, ఐటి రమేష్, కదారి లింగన్న, పొట్టవతి శ్రీకాంత్ మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు వధూవరులను ఆశీర్వదించిన వారిలో ఉన్నారు. ఈ వేడుకకు భారీ సంఖ్యలో బంధుమిత్రులు, స్థానికులు హాజరై సందడి చేశారు.

## బాసరలో వేదా భారతి పీఠం ఆధ్వర్యంలో గోమాతకు హారతి

**బాసర ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):**
నిర్మల్ జిల్లా బాసర పుణ్యక్షేత్రంలోని వేద భారతి పీఠం ఆధ్వర్యంలో



ప్రతి శనివారం సాయంత్రం గోహారతి నిర్వహిస్తున్నారు ముందుగా గణపతి పూజ రుద్రాభిషేకం గోపూజ భజనలు నిర్వహిస్తున్నారు వచ్చిన భక్తులందరికీ అన్నదానం నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో భక్తులు బాసర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఫోటో రైటప్ ఏ, ఉట్నూర్ హెచ్డి లో జయంతి కార్యక్రమం నిర్వహిస్తున్న అధికారులు

**ఫోటో రైటప్ బి షాంపూర్ గ్రామపంచాయతీలో జ్యోతిరావు పూలే జయంతి నిర్వహిస్తున్న దృశ్యం**

### ఉట్నూర్ లో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**ఉట్నూర్,ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి ):** ఉట్నూర్ ఐటీడీఏ శనివారం మహాత్మ జ్యోతిరాం పూలే



199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి సందీప్ కుమార్, ఐటిడిఏ మేనేజర్ శ్యామల, ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా షాంపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఆనాటి కాలంలో ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. ఆ మహనీయుని స్ఫూర్తితో ముందుకు నడవాలని సర్పంచ్,నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో షాంపూర్ సర్పంచ్ గారులే దీపక్, ఉపసర్పంచ్ కేశవ్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు కాట0 రమేష్, నాయకులు పాండురంగ్,రాజేశ్వర్,అశోక్, నివర్తి పటేల్, రమణ, వెంకటేష్, ఉత్తం, వెంకటి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**-గ్రామాల్లో నివాళులర్పించిన సర్పంచులు,**

**నేరడిగొండ ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):**
సామాజిక విప్లవకారుడు, బహుజన వైతాళికుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను వద్దూర్, కుమారి, లకంపూర్ గ్రామ పంచాయతీల్లో శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సామాజిక సేవలను స్మరించుకున్నారు. వద్దూర్ గ్రామంలో.. వద్దూర్ గ్రామ పంచాయతీలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ ఆడెపు శ్రీకాంత్ పాల్గొని మాట్లాడారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, విద్య కోసం పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కుమారి గ్రామంలో.. కుమారి గ్రామ పంచాయతీలో జరిగిన వేడుకల్లో సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉప సర్పంచ్ ఆడెపు రవి పూలే విగ్రహానికి నివాళులర్పించారు.




సమాజంలో అంటరానితనం, వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప నాయకుడు పూలే అని వారు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో వార్డు సభ్యులు వి. సాయి కిరణ్ యాదవ్ నాయకులు చంద్రశేఖర్,భూషణ్ వార్డు సభ్యులు ఉషాన్, సురేష్ అలాగే గ్రామస్తులు శేఖర్ నడిపిన్న వీరన్న ఫీల్డ్ అసిస్టెంట్ నర్సయ్య కుమారి కారోబార్ ఎన్. రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి

**-బిసి ఎస్సీ ఎస్టీలు రాజ్యాధికారం సాధించడమే పూలే కు నిజమైన నివాళి**

**-బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్**

**బోథ్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):**
బోథ్ మండల కేంద్రంలో బిసి, ఎస్సీ ఎస్టీ జెఎసి ఆధ్వర్యంలో డాక్టర్ విశారదన్ మహారాజ్ పిలుపుమేరకు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూజ్యోతి రావు పూలే బీసీ ఎస్సీ ఎస్టీ లకు రాజ్యాధికార మార్గాన్ని నిర్దేశించిన ఒక గొప్ప సామజిక, రాజకీయ విప్లవ మార్గదాత అని పేర్కొన్నారు. అలాగే శూద్ర సమాజం ఈ దేశ ఉత్పత్తి కులాలు, మెజారిటీ గా ఉండి దేశాన్ని నిర్మిస్తున్న కులాలు కానీ అధికారం మాత్రం ఒకటి రెండు మైనారిటీ కులాలలే అనుభవిస్తూ, దేశాన్ని ఏమాత్రం అభివృద్ధి లేకుండా నాశనం చేస్తున్నాయి అన్నారు. ముఖ్యంగా రాష్ట్రం లో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో ప్రజలందరూ ఏకమై అధికారం సాధించినపుడే అభివృద్ధి సాధ్యం అని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జేఏసీ బోథ్ మండల భాద్యులు భూమన్న, బిక్క రమేష్, షేక్ పాషా, ఉద్యోగ సంఘాల నాయకులు గంగయ్య, అశోక్, ఆటో యూనియన్ నాయకులు, బి సి ఎస్ సి ఎస్టి కుల సంఘాల నాయకులు ఇర్షద్, సుభాష్, వార్డ్ మెంబెర్ సోహెల్ పాల్గొన్నారు.

## ఫోటో రిటబ్ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇస్తున్న ఎస్టియు సంఘ నాయకులు

**-జన గణన ఎన్యుమరేటర్లుగా గిరిజన ఉపాధ్యాయులను నియమించాలి**

**-జిల్లా కలెక్టర్‌కు ఎస్టియు సంఘ నాయకుల వినతి**



**ఉట్నూర్, ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి ):**
ప్రభుత్వపరంగా చేపట్టే జన గణన 2026 కార్యక్రమంలో ఉట్నూర్ ఐటిడిఏ పరిధిలో పనిచేస్తున్న గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులను ఎన్యుమరేటర్లుగా,సూపర్ వైజర్లుగా నియమించాలని కోరుతూ శనివారం అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిష కు కలిసి విన్నవించినట్లు అదిలాబాద్ ఎస్టియు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మూగ శ్రీనివాస్ ,జాదవ్ రవికుమార్ లు తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు అవకాశం కల్పించకపోవడం సూచనియమని వారికి కూడ ఎయిర్టెల్ గా నియమించాలని కలెక్టర్ కు విన్నవించినట్లు వారు తెలిపారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జన గణన విధుల నిర్వహణ కోసం సూపర్ వైజర్లుగా, ఎన్యుమరేటర్లుగా చాలా మండలాలలో గిరిజన సంక్షేమశాఖఉపాధ్యాయులను ఎంపిక చేయలేదని అన్నారు. ఎన్నికల విధుల నిర్వహణలోగాని, జిల్లా విద్యాశాఖ నిర్వహించే విద్యాసంబద కార్యక్రమాల నిర్వహణ లో గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని అన్నారు.
కాని ప్రస్తుతం జన గణన విధుల నిర్వహణ బాధ్యతలకు గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులను ఎంపిక చేయకపోవడం విడ్డూరంగా ఉందని వెంటనే అన్ని మండలాల్లో జన గణన విధుల నిర్వహణ కు ఎన్యుమరేటర్లుగా, సూపర్ వైజర్లుగా గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులను కూడా నియమించాలని కలెక్టర్ కు కోరినట్లు తెలిపారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు ఆదర్శనీయం

## ఉట్నూర్ లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**ఉట్నూర్, ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి ):** ఆనాటి కాలంలో మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన సేవలు ఆదర్శనీయమని బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్ అన్నారు. శనివారం ఉట్నూర్ లోని రితీష్ రాథోడ్ నివాసంలో బిజెపి మండలశాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకలు నిర్వహించారు. మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన చేసిన సేవలను భావితరాలకు అందే విధంగా ప్రతి ఏడాది ఆయన జయంతి వర్ధంతి వేడుకలను నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, ఉట్నూర్ బిజెపి మండల అధ్యక్షులు బింగి వెంకటేష్, జిల్లా కార్యదర్శి కొండేరి రమేష్,మాజీ ఎంపీపీ ధనలాల్, బిజెపి నాయకులుసాడికి రాజేశ్వర్, సీపతి లింగాగౌడ్, కందుకూరి రమేష్,కొమ్ము



రామచందర్, రాథోడ్ శేషారావు, భానోత్ జగన్అడ్వకేట్,నాగభూషణం,కాల్వరవి,సానాగోపికృష్ణ,రామగిరివేణు,లక్ష్మణ్,ప్రవీణ్,చింతలరమణ,రామేశ్వర్,జాదవ్ రవి, ఉప్కమల్ల దేవిదాస్ తదితరులు పాల్గొన్నారు.

# పూలే, అంబేద్కర్ల స్ఫూర్తితో ఈ నెల 13 న సీఐటీయూ రక్తదాన శిబిరం

**మంచిర్యాల, 11 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌లోని యూనియన్ కార్యాలయంలో జరిగిన బ్రాంచ్ ముఖ్య నాయకుల సమావేశంలో బ్రాంచ్ అధ్యక్షుడు గుల్ల బాలాజీ మాట్లాడుతూ, సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా మహనీయులు జ్యోతిరావు పూలే, బి.ఆర్. అంబేద్కర్ జయంతులను పురస్కరించుకుని వారి స్ఫూర్తితో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ నెల 13 ( సోమవారం) న ఉదయం 9.30 గంటల నుంచి నస్పూర్‌లోని ప్రెస్ క్లబ్‌లో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్ అలాగే సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి హాజరవుతారని తెలిపారు.తలసేమియా బాధితులు రక్తం అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో




వారికి సహాయంగా ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జరుగనున్న ఈ కార్యక్రమానికి సింగరేణి కార్మికులు, కార్మికేతరులు, అభ్యుదయ భావాలు గల ప్రతి ఒక్కరూ పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో బ్రాంచ్ కార్యదర్శి కస్తూరి చంద్రశేఖర్‌తో పాటు నాయకులు పేరుక సదానందం, వెంకటరెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా హృదయపూర్వక నివాళులు



**మంచిర్యాల, 11,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** బిఆర్ఎస్, టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. సమాజంలో నెలకొన్న అసమానతలు, అణచివేతలపై నిరంతరం పోరాడుతూ, విద్య ద్వారానే సమానత్వం సాధ్యమని విశ్వసించిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని నాయకులు కొనియాడారు. దళితులు, మహిళల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చి ఁ న ్మ ఁ ణీ య ు వ ు ని పేర్కొన్నారు.పూలే ప్రారంభించిన విద్యా ఉద్యమం, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టుతూ సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం నెలకొనే సమాజ నిర్మాణానికి కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నస్పూర్ పట్టణ అధ్యక్షులు అక్కురి సుబ్బయ్య, కార్యదర్శి మేరుగు పవన్ కుమార్, టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సురేందర్ రెడ్డి, కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్, శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్, మాజీ కౌన్సిలర్ వంగ తిరుపతి, మాజీ కో-ఆప్షన్ సభ్యులు పి. జనార్ధన్, 26వ డివిజన్ ఇంచార్జ్ ఆకునూరు సంపత్, 24వ డివిజన్ ఇంచార్జ్ రుకుం తిరుమల్, మహిపాల్ రెడ్డి, యూత్ నాయకులు కాటం రాజు, దగ్గుల మధు, కందుల ప్రశాంత్, అట్కాపురం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బపల్లి లో యువత హ్యాండ్'కి గుడ్‌బై కార్ వైపు భారీ ఊపు

### బాల్క సుమన్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ లోకి యువకుల చేరికలు



**జైపూర్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి:** జైపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. వెంకట్రావుపల్లి దుబ్బపల్లి గ్రామంలో శనివారం రాజకీయ వేడి ఒక్కసారిగా పెరిగింది.గ్రామ యువత, మహిళలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్‌తో పాటు ఇతర పార్టీలకు రాజీనామా చేసి టీఆర్ఎస్‌లో చేరడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ స్వయంగా హాజరై పార్టీ కండువాలు కప్పి కొత్తవారిని ఆహ్వానించారు.ఈ సందర్భంగా బాల్క సుమన్ కాంగ్రెస్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.హామీల పేరిట హడావుడి అమలు విషయంలో సున్నా అదే కాంగ్రెస్ పాలన మహిళలకు బంగారం, రూ.2500, పెన్షన్లు అంటూ ఇచ్చిన మాటలు ఎక్కడ? రైతులకు రుణమాఫీ ఎక్కడ? ప్రజలను మోసం చేసి కాలం గడుపుతున్న ప్రభుత్వం ఇదే అంటూ మండిపడ్డారు.గ్రామాల్లో అభివృద్ధి లేక ప్రజలు విసిగిపోయారు. కాంగ్రెస్ నాయకులు మాటలు చెప్పడమే తప్ప పనేమీ చేయడం లేదు. అందుకే ఇప్పుడు గ్రామాల నుంచే తిరుగుబాటు మొదలైంది. దుబ్బ పల్లిలో మొదలైన ఈ జోరు రాష్ట్రం మొత్తం వ్యాపిస్తుంది అని హెచ్చరించారు.కేసీఆర్ పాలననే ప్రజలకు భరోసా అని పేర్కొన్న సుమన్, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్ గుర్తుకే ఓటేసి టీఆర్ఎస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని వేలం శ్రావణ్ కుమార్, వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మూల రాజిరెడ్డి, బల్మూరి అరవిందరావు, రిక్కుల మధుకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన పలువురు యువత, మహిళలు టీఆర్ఎస్ కండువా కప్పుకొని పార్టీలో చేరారు.

# ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్‌లో అంబలి పంపిణీ కార్యక్రమం

### వేడికాలంలో ప్రజలకు ఉపశమనం కల్పించే దిశగా ఖదీ ఫౌండేషన్ ముందడుగు

**ఆసిఫాబాద్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి :**ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఎండ తీవ్రత రోజురోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కల్పించే ఉద్దేశంతో సేవా కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ఖదీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబలి పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు ఉబెద్ బిన్ యహియా (తారిఖ్) ఆధ్వర్యంలో నిర్వహించగా, భారీ ఎండలో రోడ్డు ప్రయాణం చేస్తున్న ప్రజలు, కూలీలు, స్థానికులకు చల్లని అంబలి పంపిణీ చేసి ఉపశమనం కలిగించారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న ఈ సమయంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని స్థానికులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలాగే అబ్దుల్లా బాహెతం, మెహెరాజ్, ఓమర్ తదితరులు పాల్గొని కార్యక్రమానికి సహకారం అందించారు.ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. ప్రజలకు తాగునీరు, చల్లని పానీయాలు అందించడం ద్వారా ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడాలని వారు పేర్కొన్నారు.



## తేజాపూర్ అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య అవగాహన సదస్సు



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి:**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ఫేజ్-2లో భాగంగా తేజాపూర్ అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు.

(విఎన్ఎచ్ డి )ఆర్ఐ సెషన్లతో పాటు పోషణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా తల్లులు, గర్భిణీలకు పోషణ, శిశు సంరక్షణ, వ్యాక్సినేషన్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. బీపీ , షుగర్, టీబీ , క్యాన్సర్ లక్షణాలు, జాగ్రత్తలపై సూచనలు ఇచ్చారు.14--15 ఏళ్ల బాలికలు తప్పనిసరిగా హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకోవాలని, ఇది ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## "ఆర్జీయూకేటీ బాసరలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు"

**బాసర ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** ఆర్జీయూకేటీ బాసర ప్రాంగణంలో ఎస్సీ, ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో (అధ్యక్షత: డాక్టర్ రెవెల్లి అజయ్) శనివారం నాడు మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.వీసీ ప్రొఫెసర్ ఎ.గోవర్ధన్, డీన్ డా.విట్టల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విశేష సంఖ్యలో పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అణగారిన వర్గాల అభ్యున్నతి, అంటరానితనం నిర్మూలన, మహిళా సాధికారత కోసం పూలే చేసిన విశేష కృషిని వీసీ, డీన్ కొనియాడారు.అందరికీ విద్య అందాలన్న పూలే ఆశయ సాధన దిశగా అడుగులు వేయాలని, ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు సూచించారు.



## సామాజిక సమానత్వానికి మార్గదర్శి


**బోథ్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):**
సామాజిక సమానత్వ సమాజానికి ఓ మార్గదర్శి మహాత్మ జ్యోతిరావు పూలే అని బోథ్ సర్పంచ్ కురుమే అన్నపూర్ణ మహేందర్ పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, విద్యా హక్కులు, సామాజిక న్యాయం కోసం మహాత్మా పూలే చేసిన సేవలు అపారమని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని తెలిపారు. పూలే ఆశయాలను అమలు చేయడం ద్వారా మాత్రమే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో అంజయ్య, ఉప సర్పంచ్ విజయ రాజా,వార్డ్ సభ్యులు కర్పే శ్రీనివాస్ యువ నాయకులు సన్నీ రెడ్డి , ప్రవీణ్ , గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మ జ్యోతిబా పూలే దం ప తులకు భారతరత్న అంద జే యాలి

### మాజీ మంత్రి జోగు రామన్న

**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 11, (ప్రజా జ్యోతి):**
మహాత్మా జ్యోతి బాపూలేదం ప తులకు భారతరత్న అవా ర్డు ఇవ్వాలని మాజీ మంత్రి, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షు డు జోగు రామన్న డిమాండ్ చేశారు. సమాజానికి ఎన్నో సేవలు అందించి మార్గదర్శ కులు గా నిలిచిన పూలే దం పతుల కు కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోవడం పై ఆయన మండిపడ్డారు. తక్ష ణం వారికీ భారత రత్న అంద జేసేలా కేంద్ర ప్రభుత్వం దృష్టి సరించాలని డిమాండ్ చేశా రు. మహానీయుడు మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సం దర్భంగా ఆదిలాబాద్ పట్టణం లోని బిసి స్టడీ సర్కిల్ లో గల మహాత్మ జ్యోతిబాపూలే విగ్ర హానికి బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వ ర్యంలో మాజీ మంత్రి జోగు రామన్న ఘన నివాళులు అ ర్పించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ జ్యోతి బాపూలే సమాజంలో సమా నత్వం కోసం చేసిన కృషి ఎ ప్పటికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. విద్యా విస్తరణకు, అణగారిన వర్గాల అభ్యున్న తికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.జ్యోతిబాపూలే ఆశయాలను ప్రతి



ఒక్క రూ ఆచరణలో పెట్టాలని, స మాజంలో అసమానతలను తొలగించేందుకు కలిసి పని చే యాలని జోగు రామన్న పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు, కార్య కర్తలు పాల్గొని పూలమాలలు అర్పించి నివాళులు ఘనంగా నివేదించారు.

## ఇచ్చోడలో ఘనంగా మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

**ఇచ్చోడ, ఎప్రిల్ 11, (ప్రజా జ్యోతి):**
ఇచ్చోడ మండల కేంద్రంలో బ డుగు, బలహీన వర్గాల ఆశ జ్యోతి మహాత్మ జ్యోతిబా పూ లే జయంతి వేడుకలను ఘ నంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అధి కారులు ప్రజాసంఘాల నాయ కులు మహాత్మ జ్యోతి బాపూ లే చిత్రపటానికి ఘనంగా ని వాళులర్పించారు. జ్యోతి బా పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి కలిసి కట్టు గా నడుంబిగించాలని పిలు పు నిచ్చారు.**తహసిల్దార్ కార్యాలయం లో :**ఇచ్చోడ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో పూలే జయంతి వేడుకలు ఘ నంగా నిర్వహించారు. సామా జిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వే డుకలు శనివారం ఘనంగా ని ర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మార్వో ఇమ్రాన్ ఖాన్ మ హాత్మ జ్యోతి బా పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అణగారిన వర్గాల అ భ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడు మహా త్మ జ్యోతిబా పూలే అని కొని యాడారు. ఆయన చూపిన మార్గాన్ని అందరూ ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపు ని చ్చారు.ఈ కార్యక్రమంలో ఇ చ్చోడ మండల సీనియర్ అ సిస్టెంట్ రాములు, మండల జి పి ఒ లు సిబ్బంది, తదితరు లు పాల్గొన్నారు.**బిసి, ఎస్సీ, ఎస్టీ జెఎసి ఆధ్వ ర్యంలో....**బీసీ, ఎస్సీ,ఎస్టీ జేఏసీ ఆధ్వ ర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్ర హం వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇంఛార్జి అన్నెల లక్ష్మణ్



మా ట్లాడుతూ మహాత్మ జ్యోతి రా వు పూలే సామాజిక సంస్కర్త, అంటరానితనం, కుల వివక్ష పై అలుపెరుగని పోరాటం చే సిన యోధుడు అని బడుగు బలహీన వర్గాలకై పరిత పిం చిన ఉద్యమకారుడు, మహి ళా విద్యా మార్గదర్శకుడు మ హాత్మా శ్రీ జ్యోతిరావు పూలే అని కొనియాడారు.బీసీ జే ఏ సీ ఇచ్చోడ మండల ప్రధాన కార్యదర్శి పిల్లి. నరేష్ మాట్లా డుతూ బలహీనవర్గాల దీన జన బాంధవుడు, సమ సమా జ నిర్మాణ కృషి వలుడు భవి ష్యత్తు తరాలకు స్ఫూర్తి ప్రదా త అని తెలియజేశారు. ఈ కా ర్యక్రమంలో బీసీ సంఘం నా యకులు సామన్ పెల్లి సుద ర్శన్ కృష్ణ యాదవ్, దత్తు, అంబేకర్ పాండురంగ్, గ్రామ అభివృద్ధి కమిటీ ఇచ్చోడ ప్ర ధాన కార్యదర్శి రేణిగుంట సు రేష్, పెద్దలు పొన కంటి ఆశ న్న, కొత్తూరు లక్ష్మణ్ తదిత రులు పాల్గొన్నారు.

## ప్రియం విశ్వకర్మ లబ్ధిదారులకు కుట్టు మిషన్ల పంపిణి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 11 ,( ప్రజాజ్యోతి ):**
నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండలంలోని కాల్వ గ్రామంలో విశ్వకర్మ లబ్దిదారులు కొండాపురం వనిత నర్సయ్య , జంబుగ నవనీత నరేష్ , తులసి భార్గవి లక్షణ్లకు పియం విశ్వకర్మ యోజన నిర్మల్ జిల్లా ఇంప్లిమెంటేషన్ కమిటీ మెంబర్ సామ రాజేశ్వర్ రెడ్డికుట్టు మిషన్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ఈ యొక్క పథకంలో జిల్లాలో దాదాపు 3500 కుటుంబాలకు ప్రయోజనం చేకూరిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అంతరించి పోతున్న చేతి వృత్తులను తిరిగి లాబదాయకంగా మార్చాలనే తలంపుతో దాదాపు 16 రకాల చేతి వృత్తులవారికి అతి తక్కువ వడ్డీతో లక్ష నుండి మూడు లక్షల వరకు రుణాలు అందించడం జరిగిందని మరియు పదిహేను వేల రూపాయల చేతి పనిముట్ల కిట్టును ఉచితంగా ఇవ్వడం జరిగిందని వారు వారి కుల వృత్తులను తిరిగి ప్రారంభించి సమాజంలో ఆర్థికంగా ఎదగాలని ఈ పథకం యొక్క ఉద్దేశం అని తెలపడం జరిగింది. కాల్వ గ్రామ



లబ్దిదారులు మా కోసం ఇంతమంచి పథకాన్ని ఇచ్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ప్రత్యేక దన్యవాదాలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమం లో అయిండ్ల నర్సారెడ్డి బీజేపీ మండల అధ్యక్షులు మరియు మండల నాయకులు నరేష్ రెడ్డి, శ్రీకాంత్ లు పాల్గనడం జరిగింది.

# కొమురం భీం స్టడీ సర్కిల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో

## పాల్గొన్న సిర్పూర్(టి) ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ రావు

**ఏప్రిల్ 11, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకేంద్రంలోని కొమురం కుమరం భీమ్ స్టడీ సర్కిల్ లో కొమురం భీమ్ స్టడీ సర్కిల్ వ్యవస్థాపకులు వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.సమ్మేళనా నికి సిర్పూర్(టి) శాసన సభ్యులు డాక్టర్ హరీష్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ఏకలవ్య ఫౌండేషన్,కొమురం భీం స్టడీ సర్కిల్ వ్యవస్థాప కులు వేణుగోపాల్‌రెడ్డిలతో కలిసి సిర్పూర్(టి) ఎమ్మెల్యేపాల్వాయిహరీష్ బాబు అట్టి సందర్భంలో మాట్లాడుతూ.ఆదివాసులు కేవలం ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా ప్రైవేటు ఉద్యోగాలు సాధించే దిశగా ప్రయత్నం చేయాలని అన్నారు. చదువుతోపాటు నైపుణ్యాలను అలవరుచుకోవాలని తద్వారా పోటీ ప్రపంచంలో తమ కాళ్ల మీద తాము నిలబడగలుగుతారని అన్నారు.ఈ కార్యక్రమం లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్, ఆసిఫాబాద్ డిసిసి అధ్యక్షులు ఆత్రం సుగుణక్క ,జిల్లా



గ్రంథాలయ సంస్థ చైర్మన్ కామెడే అనిల్, స్టడీ సర్కిల్ లో చదువుకొని ఉద్యోగాలు నిర్వహిస్తున్న ఆదివాసి ఉద్యోగులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నియంత్రణపై కెమిస్ట్‌లు, మెడికల్ షాప్ యజమానులకు అవగాహన

**-ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించరాదని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ హెచ్చరిక**

**-డ్రగ్స్, గంజాయి, కల్తీ కల్లు నియంత్రణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం**





**ఆసిఫాబాద్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ పట్టణంలో ఔషధ నియంత్రణ మరియు నియంత్రణ వ్యవస్థ బలోపేత దినోత్సవం, అలాగే 99 రోజుల ప్రజా పాలన––ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రజా అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఔషధ నియంత్రణ శాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అశ్విని గారి ఆధ్వర్యంలో జిల్లా ఫార్మాసిస్ట్‌లు, మెడికల్ షాప్ యజమానులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక రావి గార్డెన్ చెక్‌పోస్ట్ వద్ద జరిగిన కార్యక్రమానికి జిల్లా వైద్యాధికారి సీతారాం, ఐబొా భాస్కర్, జూూ+జుజు టీమ్ సభ్యుడు రమేష్ తదితరులు హాజరయ్యారు.కార్యక్రమంలో కెమిస్ట్‌లు, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులకు డ్రగ్స్, గంజాయి, కల్తీ కల్లు వంటి నిషేధిత పదార్థాల నియంత్రణపై అవగాహన కల్పించారు. అలాగే ఔషధాల సరైన వినియోగం, షెడ్యూల్ డ్రగ్స్ నిబంధనలపై వివరించారు.డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అశ్విని మాట్లాడుతూ వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎలాంటి మందులు విక్రయించరాదని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా నార్కోటిక్స్, నిషేధిత ఔషధాలను విక్రయించబోమని ప్రతిజ్ఞ చేయించారు. అలాగే పాఠశాలల్లో నిర్వహించిన డ్రగ్స్ కంట్రోల్ క్విజ్, ఎస్సే రైటింగ్ పోటీలలో విజేతలైన విద్యార్థులకు జిల్లా అధికారులు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కెమిస్ట్‌లు, విద్యార్థులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే జయంతి వేడుకలు

**లక్సెట్టిపేట, ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి) :** అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని స్థానిక అంబేద్కర్ సంఘ భవనంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు ముల్కల రాందాస్ మాట్లాడుతూ.. పూలే దేశానికి ఆదర్శవంతుడని ఆయన చేసిన పనులు చిరస్మరణీయమన్నారు. పూలే ఆలోచనల ప్రభావం డా. బి.ఆర్. అంబేద్కర్ పై పూలే స్పష్టంగా కనిపించిందన్నారు. డా.అంబేద్కర్ తన గ్రంథం "హూ వర్ ది శుద్రాస్?" ను పూలే స్మృతికి అంకితం చేశారు. సామాజిక ప్రజాస్వామ్యం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యం వ్యర్థమనే డా.అంబేద్కర్ భావనకు మూలం పూలేనే అన్నారు. మతం, కులం పేరుతో సమాజాన్ని మళ్లీ చీల్చే ప్రయత్నాలు జరుగుతున్న ఈ కాలంలో పూలే హేతువాదం మరింత అవసరం. పూలే మనకు పూజించడానికి విగ్రహం ఇవ్వలేదు, ఆలోచించడానికి ఆయుధం ఇచ్చాడు. పూలేను చదవడం అంటే చరిత్రను కాదు, వర్తమానాన్ని మార్చే



ధైర్యాన్ని పొందడం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు దొంత నరసయ్య, శనిగారపు లింగన్న, తొగరు కాంతయ్య, లింగంపల్లి వెంకటేష్, మాలెం చిన్నయ్య, కలాల రమేష్, మేకల బానేష్, చుంచు రమేష్, దర్శనాల నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఇంటర్మీడియట్ ఫలితాలు!

**మంచిర్యాలరూరల్ ఏప్రిల్11(ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ సేవల్లో మరో ముందడుగు వేసింది. ఐటీఈడిసి శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు దార్శనికతలో ప్రారంభమైన తెలంగాణ మీసేవ వాట్సాప్/చాట్‌బాట్ ప్లాట్‌ఫామ్ వేగంగా విస్తరిస్తూ 580కి పైగా ప్రభుత్వ సేవలను అందిస్తోంది.ఈ క్రమంలో రేపటి నుంచి ఇంటర్మీడియట్ ఫలితాలను విద్యార్థులు నేరుగా వాట్సాప్ ద్వారా పొందే సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది.తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ విద్యార్థులు ఏప్రిల్ 12 నుండి తమ బోర్డ్ పరీక్షల ఫలితాలను మీసేవ వాట్సాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.ఇందుకు వెబ్‌సైట్‌లో లాగిన్ కావడం లేదా మీసేవ కేంద్రాన్ని సందర్శించడం అవసరం లేదు.ఇప్పటికే ఈప్లాట్‌ఫామ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఇంటర్మీడియట్, ఎస్ఎస్సి హాల్ టికెట్లను ఉచితంగా పొందారు.తాజాగా ఫలితాల సేవ కూడా అందుబాటులోకి రావడంతో విద్యార్థులకు మరింత సౌలభ్యం కలగనుంది.విద్యార్థులు 8096958096 నంబర్‌ను "మీసేవ తెలంగాణ "గా సేవ్ చేసి వాట్సాప్‌లో "హాయ్ " పంపాలి.అనంతరం "టిజిబిఐఈ ఎక్సమ్ రిజల్ట్స్ "ఎంపిక చేసి రోల్ నంబర్, సంవత్సరం,స్ట్రీమ్ వివరాలు నమోదు చేస్తే ఫలితం వెంటనే వాట్సాప్‌లో అందుతుంది."మీసేవ వాట్సాప్ కేవలం సౌకర్యం మాత్రమే కాదు, ప్రజలు ప్రతిరోజూ ఉపయోగించే వేదికపై ప్రభుత్వ సేవలను చేరవేయడం లక్ష్యం" అని మంత్రి డి. శ్రీధర్ బాబు తెలిపారు.

# కనర్ గాం లో ఘనంగా మహాత్మా జ్యోతిబాపూలే 200వ జయంతి వేడుకలు



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం కనర్ గాం గ్రామపంచాయతీ పరిధిలో మహాత్మా జ్యోతిబాపూలే 200వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కనర్ గాం సర్పంచ్ కొట్నాక్ భీమ్ రావు, ఉప సర్పంచ్ జీవన్, మాలి సంఘం, గ్రామ పటేల్ శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ మాలి సంఘం సభ్యులు, ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాత్మా జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పూలే జీవితం, సమాజ సంస్కరణలో ఆయన చేసిన విశిష్ట సేవలు, విద్యాభివృద్ధి కోసం ఆయన అందించిన కృషిని వక్తలు వివరించారు.సమానత్వం, విద్యా ప్రాధాన్యం, సామాజిక న్యాయం వంటి అంశాలపై పూలే ఇచ్చిన సందేశాలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని నాయకులు, గ్రామస్తులు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సృష్టి డిఫెన్స్ అకాడమీలో ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

**మంచిర్యాల, 11, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాలలోని సృష్టి డిఫెన్స్ అకాడమీలో మహాత్మా జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకుని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అకాడమీ డైరెక్టర్



అంబాల రాజ్ కుమార్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిబాపూలే సమాజంలో ఉన్న అంటరానితనం, అస్పృశ్యత నిర్మూలనకు మరియు మహిళా విద్యాభివృద్ధికి నిర్విరామంగా కృషి చేసిన మహనీయుడని తెలిపారు. ఆయన ఆలోచనలు నేటి యువతకు ఆదర్శప్రాయ మన్నారు.ఈ కార్యక్రమంలో చిప్పకుర్తి శ్రీనివాస్, జాగిరి రాజేష్, గోపాల్, సల్మాన్, అర్జున్, రాము, లావణ్య, ఆశ తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సుర్దాపూర్ గ్రామంలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**కెరమెరి, ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి :** కెరమెరి మండల కేంద్రంలో సుర్దాపూర్ లోని మాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 200 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే గారి చిత్రపటానికి పూలమాలలు వేసి గ్రామస్తులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పటేల్ మాట్లాడుతూ అణగారిన వర్గాల సామాజిక న్యాయం, మహిళా విద్య కోసం మహాత్మా పూలే చేసిన విశేష కృషిని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్, శేషారావు గ్రామ అధ్యక్షులు, ఉపాధ్యాయులు సురేష్, భీమ్రావు, గ్రామస్తులు వంశీ, సదు, విశ్వనాథ్, మొండి, నాందేవ్, భాపు, దొడ్డజి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక అసమానతలపై అలుపెరుగని పోరాలు చేసి, అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి కృషి చేసిన సామాజిక దార్శనీకుడు మహాత్మా జ్యోతిరావు పూలే

**మంచిర్యాల జిల్లా సమాజ్ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి ఉత్సవాలు**



**మంచిర్యాల, 11,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** సామాజిక అసమానతలపై అలుపెరుగని పోరాటం చేసి, అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని వక్తలు కొనియాడారు. మంచిర్యాల జిల్లా బీసీ సమాజ్ ఆధ్వర్యంలో మంచిర్యాలలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల ఐబీ చౌరస్తాలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పూలే దంపతుల చిత్రపటాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మంచిర్యాల జిల్లాలో ప్రతి గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే, ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే విగ్రహాలను బీసీ సమాజ్ ఆధ్వర్యంలో స్థాపిస్తామని తెలిపారు. సామాజిక అసమానతలపై పోరాడిన పూలే అజ్ఞానమే అన్ని అనర్థాలకు మూలమని, విద్య ఒక్కటే పరిష్కారమని విశ్వసించి, చాలా కాలం క్రితమే వెనుకబడిన వర్గాల కోసం పాఠశాలలు స్థాపించి, బాలికలకు విద్యను అందించిన జ్ఞానజ్యోతి అని కొనియాడారు. కులవ్యవస్థ నిర్మూలన, అంటరానితనానికి వ్యతిరేకంగా, సతీ సహగమనం వంటి సామాజిక దురాచారాలను వ్యతిరేకించి, స్త్రీ స్వేచ్ఛ కోసం పోరాడిన సంఘ సంస్కర్తగా పూలేను గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజలకు విద్య అందించాలనే లక్ష్యంతో ఎన్నో పోరాటాలు చేసిన మహనీయుడని అన్నారు. పూలే తన భార్య సావిత్రిబాయి పూలేకు ఉన్నత విద్యాభ్యాసంలో చేయూత నందించి, ఆమె ద్వారా బాలికల విద్యాభివృద్ధికి పునాదులు వేసిన విషయాన్ని ప్రస్తావించారు. అయితే నేటికీ చాలా గ్రామాల్లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాలు కనిపించకపోవడం దురదృష్టకరమని, గ్రామీణ ప్రజలకు ఆయన గురించి సరైన అవగాహన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బీసీ సమాజ్ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన పూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేసేలా ప్రజల్లో చైతన్యం కల్పించే కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి అనేకసార్లు వినతిపత్రాలు అందజేసి, ప్రతి గ్రామంలో పూలేతో పాటు బీసీ మహనీయుల విగ్రహాలను ప్రతిష్ఠించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో బీసీ సమాజ్ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని యజ్ఞంలా నిర్వహిస్తామని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో మహాత్మ జ్యోతిరావు పూలే అలాగే బీసీ మహనీయుల విగ్రహాల ప్రతిష్ఠకు అవసరమైన స్థలాలను మంజూరు చేసి, వారి జయంతి, వర్ధంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. భావితరాలకు మహనీయుల గొప్పతనాన్ని తెలియజేయడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలోగౌడ్ సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గాజుల ముకేశ్ గౌడ్, పద్మశాలి సంఘ నాయకులు బొట్ల సత్యం, మున్నూరు కాపు సంఘ నాయకులు కస్తూరి నాగరాజు, సీనియర్ బీసీ నాయకులు బెల్లంకొండ మురళి, పెరక సంఘ నాయకులు కర్రె లచ్చన్న, ఎల్లపుడు సంఘ నాయకులు తులా మధుసూదన్, విశ్వబ్రాహ్మణ నాయకులు కర్ణకంటి రవీందర్, మైనార్టీ నాయకులు ఎం.డి. షఫీ, గంగపుత్ర సంఘ నాయకులు మంచర్ల సదానందం, దుర్గం రాజేశం గౌడ్, ఎదునూరి రమేష్, కల్వల అంజన్న, తగురం శ్రీనివాస్, అనంతుల మహేష్, రాజుగారి మహేష్, పల్లపు శీను, పాలిశెట్టి వినోద్ కుమార్, తాటిపాముల సమ్మన్న, చల్ల విజయ్ కుమార్, గుమ్ముల శ్రీనివాస్, బద్ది శ్రీను, గుమ్ముల సుదర్శన్, జక్కం రవీందర్, వెన్నంపల్లి మురళి, నులికొండ శ్రీనివాస్, నులికొండ ప్రకాష్, జక్కం పున్నం చందు, మెంతల సంతోష్, దూరిశెట్టి రాజేందర్, కట్టోజు రమణాచారి తదితరులు పాల్గొన్నారు.

# జన్నారం నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఉదయ్ కిరణ్




**జన్నారం,ఏప్రిల్11(ప్రజాజ్యోతి):** జన్నారం మండల నూతన ఎస్సైగా ఉదయ్ కిరణ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహించిన గొల్లపల్లి అనూష బదిలీపై రామగుండం వెళ్లడంతో ఆమె స్థానంలో ఆసిఫాబాద్ టౌన్ ఎస్.ఐ గా విధులు నిర్వహించిన ఉదయ్ కిరణ్ జన్నారం ఎస్.ఐ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ జన్నారం మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణే నా ప్రధాన ధ్యేయం అని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన పోలీసు సేవలు అందిస్తానని అన్నారు. ఫిర్యాదులను వెంటనే స్వీకరించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ప్రజలు ఏ సమయంలోనైనా తమ సమస్యలను తీసుకురావచ్చని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణకు అధికారులు, ప్రజలు, రాజకీయ నాయకులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది నూతన ఎస్సై ఉదయ్ కిరణ్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# అంకుసాపూర్‌లో సాఫీగా మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ



**ప్రజా జ్యోతి ఏప్రిల్ 11 ఆసిఫాబాద్:** ఆసిఫాబాద్ మండలం అంకుసాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమం శుక్రవారం సాఫీగా, క్రమబద్ధంగా నిర్వహించారు. టేకం గంగారం సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ద్వారా కేటాయించిన రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అంకుసాపూర్, రవిచంద్ర కాలనీ పరిధిలోని రేషన్ కార్డు దారులు పెద్ద సంఖ్యలో హాజరై తమకు కేటాయించిన బియ్యాన్ని స్వీకరించారు. పంపిణీ ప్రక్రియ సజావుగా జరగడంతో లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీలర్ రేగుంట కేశవ్‌తో పాటు పలువురు రేషన్ కార్డు లబ్ధిదారులు పాల్గొన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంపిణీ పూర్తికావడంతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. వారు పేర్కొన్నారు.

# గనిలో ప్రతి విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగుల పీపీఈ తప్పనిసరిగా పాటించాలి

**-జీఎం సేఫ్టీ బెల్లంపల్లి రీజియన్ రఘుకుమార్**

**- ఐకె ఓసీ - ఐకె 1ఏ గనులలో బీఎంపీ రీజియన్ ఇన్స్పెక్షన్**



**మంచిర్యాల, 11, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** సింగరేణి గనిలో ప్రతీ విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగులు పర్సనల్ ప్రొటెక్టివ్ ఎక్విప్మెంట్ (పీపీఈ)ను తప్పనిసరిగా పాటించాలని జీఎం సేఫ్టీ బెల్లంపల్లి రీజియన్ రఘుకుమార్ సూచించారు. శనివారం ఐకే గ్రూప్‌కు చెందిన ఐకే ఓసీ -- ఐకే 1ఏ గనులను ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించిన ఆయన, పనిప్రదేశాలు, భవిష్యత్ ప్రణాళికలు, ప్రతిపాదిత అభివృద్ధి పనులు, వెంటిలేషన్ ఏర్పాట్లను సమీక్షించారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ.వి. రెడ్డితో కలిసి ముందుగా ఐకే 1ఏ గనిలో ప్రస్తుతం కొనసాగుతున్న 3వ సీంలో ఉత్పత్తి విధానాన్ని పరిశీలించారు. అలాగే 2వ సీంలో త్వరలో ఉత్పత్తి ప్రారంభం కోసం చేపడుతున్న అభివృద్ధి పనులు, వెంటిలేషన్ సదుపాయాలను పర్యవేక్షించారు. వెల్డింగ్ పనుల్లో నిమగ్నమైన కార్మికులు రక్షణ పరికరాలను సమర్థవంతంగా ఉపయోగిస్తున్నారా లేదా అన్నదానిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. గనిలో ప్రతి ఉద్యోగి పీపీఈను కచ్చితంగా పాటిస్తేనే సంస్థ లక్ష్యంగా పెట్టుకున్న "ఆవర్ ఏమ్ జీరో హామ్" నినాదం సాకారం అవుతుందని పేర్కొన్నారు. అలాగే ఐకే ఓసీలోనూ రక్షణా ప్రమాణాలపై తనిఖీలు నిర్వహించారు. డ్రిల్లింగ్, బ్లాస్టింగ్ పనులు నిబంధనలకు అనుగుణంగా జరుగుతున్నాయా అన్నది పరిశీలించారు. వాహనాల ఫిట్‌నెస్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, గాలి పూర్తిగా తీసిన తరువాతనే డంపర్ల మరియు ఇతర భారీ వాహనాల చక్రాల మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కూడా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకే గ్రూప్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ.వి. రెడ్డి, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ విజయ్ కుమార్, ప్రాజెక్ట్ మేనేజర్ ఎం. నాగన్న, మేనేజర్ ఆపరేషన్స్ జి. శంకర్, పిట్ ఇంజనీర్ ఆర్. భీమన్న, బ్లాస్టింగ్ ఇన్‌చార్జ్ ఏ. కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఎగ్జిక్యూటివ్‌లకు హెచ్ఆర్‌ఏ, గ్రాట్యుటీ పెంపు - సర్క్యులర్ జారీ

**మంచిర్యాల, 11, ఏప్రిల్ ట (ప్రజా జ్యోతి ):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) సంస్థలో ఎగ్జిక్యూటివ్‌లకు గృహ భత్యం (హెచ్ఆర్‌ఏ) అలాగే గ్రాట్యుటీ పరిమితిని 25 శాతం మేర పెంచుతూ ఎగ్జిక్యూటివ్ ఎస్టాబ్లిష్‌మెంట్ సెల్ పేరున డైరెక్టర్ సంతకంతో యాజమాన్యం సర్క్యులర్ విడుదల చేసింది.డియర్నెస్ అలవెన్స్ (డీఏ) 50 శాతాన్ని దాటి 51.8 శాతానికి చేరుకున్న నేపథ్యంలో, 2018 సర్క్యులర్‌లోని నిబంధనల ప్రకారం ఈ పెంపు అమలు చేయనున్నట్లు వెల్లడించింది. ఈ నిర్ణయం 2025 అక్టోబర్ 1 నుంచి అమల్లోకి వస్తుందని తెలిపింది.. బోర్డ్ స్థాయి, బిలో బోర్డ్ స్థాయి ఎగ్జిక్యూటివ్‌లతో పాటు నాన్-యూనియన్‌సూపర్వైజర్లకుఈప్రయోజనం వర్తించనుంది.నగరాల వర్గీకరణ ఆధారంగా హెచ్ఆర్‌ఏ శాతం నిర్ణయించారు. ఎక్స్ క్లాస్ నగరాల్లో 30 శాతం, వై క్లాస్ నగరాల్లో 20 శాతం, జెడ్ క్లాస్ నగరాల్లో 10 శాతం బేసిక్ పేపై హెచ్ఆర్‌ఏ చెల్లించనున్నారు.ఇక గ్రాట్యుటీ పరిమితిని ప్రస్తుతం ఉన్న 20 లక్షల నుంచి 25 లక్షల రూపాయలకు పెంచారు. ఈ మార్పులు సంస్థలోని ఉద్యోగులకు ఆర్థికంగా ఉపశమనం కలిగించనున్నాయి.సంబంధిత మార్పులకు సముచిత అధికారుల ఆమోదం పొందినట్లు సర్క్యులర్‌లో వివరించారు. అలాగే ఈ మార్పులను ఎస్‌ఏపీ వ్యవస్థలో అమలు చేయాలని సంబంధిత విభాగాలకు సూచనలు జారీ చేశారు.

# పోస్టల్ పిన్ కోడ్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు పరచాలి

**ఆళవందార్ వేణు మాధవ్**



**మంచిర్యాల, 11,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** భారతదేశంలో పోస్టల్ వ్యవస్థ ప్రజల మధ్య సమాచార మార్పిడికి కీలక ఆధారంగా నిలుస్తోందని డెమొక్రటిక్ సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ అన్నారు. ఇండియా పోస్ట్ ద్వారా ప్రతి రోజూ లక్షలాది లేఖలు, పార్సిళ్లు పంపిణీ అవుతున్న నేపథ్యంలో, సరైన చిరునామాతో పాటు పిన్ కోడ్ నమోదు చేయడం అత్యంత అవసరమని ఆయన అన్నారు.ప్రభుత్వ శాఖలు ప్రజలకు పంపే అధికారిక లేఖలలో పూర్తి చిరునామా మరియు పిన్ కోడ్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఈ వివరాలు లేకపోవడం వల్ల పోస్టల్ సేవల్లో ఆలస్యం, తప్పుదారి పట్టడం, లేదా పూర్తిగా పంపిణీ కాకపోవడం వంటి సమస్యలు తలెత్తు తున్నాయని తెలిపారు. దీని వల్ల ప్రజలు ఇబ్బందులు పడటమే కాకుండా ప్రభుత్వ సేవలపై నమ్మకం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు.భారతదేశంలో పిన్ కోడ్ వ్యవస్థను 1972 ఆగస్టు 15న ప్రవేశపెట్టారని, దీనిని భారత తపాలా శాఖలో పనిచేసిన శ్రీరామ్ భికాజీ వేలంకర్ రూపొందించారని గుర్తుచేశారు. దేశాన్ని విభిన్న జోన్‌లుగా విభజించి, ప్రతి ప్రాంతానికి ప్రత్యేక సంఖ్య కేటాయించడం ద్వారా పోస్టల్ పంపిణీ సులభతరం చేయడమే ఈ విధానం లక్ష్యమని వివరించారు.ఆరు అంకెల పిన్ కోడ్‌లో మొదటి అంకె ప్రాంతాన్ని, రెండో అంకె ఉప ప్రాంతాన్ని, మూడో అంకె జిల్లాను, చివరి మూడు అంకెలు సంబంధిత పోస్ట్ ఆఫీసును సూచిస్తా యని తెలిపారు. పిన్ కోడ్ చిన్న సంఖ్యలా కనిపించి నప్పటికీ పోస్టల్ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.పిన్ కోడ్ లేకుండా చిరునామా ఇవ్వడం వల్ల లేఖలు ఆలస్యంగా చేరడం, సార్టింగ్ సమయంలో గందరగోళం ఏర్పడడం, ఒకే పేరుతో ఉన్న గ్రామాలు లేదా పట్టణాల మధ్య భ్రాంతి కలగడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని చెప్పారు. ముఖ్యమైన పత్రాలు, బ్యాంక్ లేఖలు, ఉద్యోగ సమాచారం, పరీక్ష హాల్ టికెట్లు ఆలస్యం కావడం లేదా కోల్పోవడం వంటి ఘటనలు జరుగు తున్నాయన్నారు.ఇప్పటి కాలంలో ఆన్‌లైన్ షాపింగ్ పెరిగిన నేపథ్యంలో పిన్ కోడ్ తప్పుగా నమోదు చేస్తే డెలివరీలు నిలిచి పోవడం, ఆర్డర్లు రద్దు కావడం, అదనపు ఛార్జీలు విధించబడే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు. అత్యవసర సేవలు, ముఖ్యంగా ఔషధాలు లేదా ప్రభుత్వ నోటీసుల పంపిణీ కూడా ఆలస్యం అవుతుందని తెలిపారు.పిన్ కోడ్ లేకపోవడం వల్ల ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల డేటా నిర్వహణలో కూడా సమస్యలు ఎదురవు తున్నాయని అన్నారు. పెద్ద నగరాల్లో ఒకే ప్రాంతంలో అనేక కాలనీలు ఉండటంతో పిన్ కోడ్ లేకుండా సరైన గమ్యస్థానం గుర్తించడం కష్టమవుతుందని వివరించారు.ఈ సమస్యలను నివారించేందుకు ప్రభుత్వ శాఖలు ప్రతి లేఖలో పూర్తి చిరునామా మరియు పిన్ కోడ్ తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేయాలని వేణు మాధవ్ కోరారు. ఇది పోస్టల్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చడమే కాకుండా, ప్రజలకు సేవలను సమయానికి అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ప్రతి ఒక్కరూ పిన్ కోడ్ ప్రాముఖ్యతను అర్థం చేసుకొని దాన్ని తప్పనిసరిగా ఉపయోగించాలని ఆయన సూచించారు. పూర్తి చిరునామా మరియు పిన్ కోడ్ వినియోగం ద్వారా పోస్టల్ సేవలు వేగవంతం అవుతాయని, ప్రజలకు మెరుగైన సేవలు అందు బాటులోకి వస్తాయని తెలిపారు.

# 38వ డివిజన్లో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన

**మంచిర్యాల కార్పొరేషన్ మేయర్ ధరణి మధుకర్**



**మంచిర్యాల, 11, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 38వ డివిజన్‌లో కామర కిరణ్ -- హరి చందన దంపతుల ఇందిరమ్మ ఇల్లు (నూతన గృహం)ను మంచిర్యాల కార్పొరేషన్ మేయర్ ధరణి మధుకర్ శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ సల్ల రమ్య మహేష్, 38వ డివిజన్ కార్పొరేటర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి విజయరాణి తిరుపతితో కలిసి రిబ్బన్ కట్ చేసి గృహాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ ధరణి మధుకర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి అర్హుడికి గృహసౌకర్యం అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఇలాంటి గృహాల నిర్మాణంతో పేదల జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఎవరికైనా సమస్యలు ఉంటే ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు మరింత మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తూముల నరేష్, 39వ డివిజన్ కార్పొరేటర్ పూదరి ప్రభాకర్, సునీత, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ సూరం సతీష్, డివిజన్ అధ్యక్షుడు తోట మల్లయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రుద్రనారాయణ, దుర్గస్వామి, మధుకర్ రెడ్డి, బద్రి శ్రీనివాస్, లక్ష్మణ్, గవ్వల అనిత, జాడి ప్రమీలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టిజన్‌ల సమ్మెకు మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు మద్దతు

**ఆర్టిజన్‌లకు న్యాయం చేయాలి**

**ఎస్ఈ కార్యాలయం వద్ద దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం**





**మంచిర్యాల, 11 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా కేంద్రంలో విద్యుత్ శాఖ ఆర్టిజన్‌లు చేపట్టిన నిరాహార దీక్షకు మాజీ ఎమ్మెల్యే నడి పెల్లి దివాకర్ రావు మద్దతు తెలిపారు. న్యాయ యం వై న డిమాండ్ల కోసం పోరాడుతున్న ఆర్టిజన్‌ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఎస్ఈ (సూపరింటెండింగ్ ఇంజినీర్) కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన దీక్షా శిబిరాన్ని ఆయన శనివారం సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడిచిపెట్టి కార్మికులకు అండగా నిలవాలని సూచించారు."గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ ఉద్యోగులకు అన్ని విధాలుగా మద్దతు అందించామని" ఆయన గుర్తు చేశారు. ఆర్టిజన్‌ల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు తమ మద్దతు కొనసాగుతుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి న్యాయం చేయాలని కోరారు.విద్యుత్ శాఖకు చెందిన ఆర్టిజన్‌లు మరియు పీస్ రేట్ కార్మికులు తమ హక్కుల సాధన కోసం శాంతియుతంగా నిరాహార దీక్ష చేపట్టారని, వారి డిమాండ్లను సానుకూలంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ కూడా పాల్గొని ఆర్టిజన్‌లకు మద్దతు తెలిపారు.

# మందమర్రిలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**పూలే ఆలోచనపరుల ఆధ్వర్యంలో**

**పూలే ఆశయాలకు ఘన నివాళి**

**కేక్ కట్ చేసి నివాళులర్పించిన**

**అంబేద్కర్ సంఘం నాయకులు**



**మందమర్రి టౌన్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి :**మందమర్రి మార్కెట్ ప్రాంతంలో శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను అంబేద్కర్ సంఘం ఆధ్వ ర్యంలో ఘనం గా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని పూలే సమాజానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. విద్య, సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు.అణగారిన వర్గాలకు విద్య అందించడంలో, మహిళా సాధికారత కోసం పోరాడడంలో జ్యోతిరావు పూలే చేసిన సేవలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని నాయకులు పేర్కొన్నారు. సమాజంలో అసమానతలు తొలగి ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు లభించేలా పూలే ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. అలాగే శనివారం సాయంత్రం జ్యోతిరావు పూలే చరిత్రను సినిమా రూపంలో ప్రదర్శించారు. దీనికి పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలు హాజరై అతని జీవిత చరిత్రను తిలకించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు. స్థానిక కార్మికులు, యువకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు అర్పించారు. వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి.

# మహనీయుల జయంతి కార్యక్రమాలు నిర్వహించుకోవటం ద్వారా వారి ఆశయసాధనకు అందరి బాధ్యతగా భావించాలి

**- శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్**

**-శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో ఘనంగా మహాత్మా జ్యోతీబా పూలే జయంతి వేడుకలు**




**మంచిర్యాల, 11 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** మహనీయుల జయంతి కార్యక్రమాలు నిర్వహించు కోవటం ద్వారా వారి ఆశయసాధనకు అందరి బాధ్యతగా భావించాలని మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు.శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్లో బహుజన వర్గాల అభ్యుదయానికి కృషి చేసిన మహాత్మా జ్యోతీబా పూలే 199వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం అధికారికంగా ఈ వేడుకలను నిర్వహించడం సింగరేణిలో ఆనవాయితీగా కొనసాగుతున్నది. ఈ సందర్భంగా ముందుగా జ్యోతీబా పూలే చిత్రపటానికి జీఎం మునిగంటి శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జయంతి సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగాజీఎం మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతి, స్త్రీ విద్యా వ్యాప్తి, బాల్య వివాహాల నిర్మూలన, వితంతు వివాహాల ప్రోత్సాహం కోసం దాదాపు రెండు శతాబ్దాల క్రితమే జ్యోతీబా పూలే కృషి చేశారని తెలిపారు. సమాజంలో నెలకొన్న అసమానతలు, దురాచారాలను నిర్మూలించేందుకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. అందుకే ఆయన మహాత్ముడిగా చరిత్రలో నిలిచారని అన్నారు.సంస్థ అభివృద్ధి కోసం అందరూ సమాన భావనతో కలిసికట్టుగా పనిచేయాలని, అప్పుడు మాత్రమే సింగరేణి మనుగడ సాధ్యమ వుతుందని సూచించారు.జయంతి సందర్భంగా ఏరియా పరిధిలో నిర్వహించిన జ్యోతీబా పూలే జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలలో విజేతలకు జీఎం చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఉద్యోగులు అందరూ కలిసి థీమ్ సాంగ్ ఆలపించారు. చిన్నారి శ్రీహిత జ్యోతీబా పూలే సందేశాత్మక గీతంతో అందరినీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో బీసీ లైజన్ ఆఫీసర్ (ఎస్ఓ టూ జీఎం) ఎన్. సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ బాజీ సైద, అధికారుల సంఘం అధ్యక్షుడు కె. వెంకటేశ్వర్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ రమణారావు, డీజీఎం (ఐఈడీ) రాజన్న, డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, ఎస్సీ లైజన్ ఆఫీసర్ ఆనంద్ కుమార్, ఎస్టేట్స్ మేనేజర్ వరలక్ష్మి, గుర్తింపు సంఘం అసిస్టెంట్ బ్రాంచి సెక్రటరీ ముస్కె సమ్మయ్య, జీఎం చర్చల ప్రతినిధి బద్రి బుచ్చయ్య, బీసీ సంక్షేమ సంఘం వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, లా ఆఫీసర్ మల్లేష్, సూపరింటెండింగ్ సర్వే ఆఫీసర్ నర్సింగరావు, సెక్యూరిటీ ఆఫీసర్ జక్కారెడ్డి, సీనియర్ పీఓలు మురళి, ప్రశాంత్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



# బహుజన ముద్దుబిడ్డ బహుజనాల ఆశాజ్యోతి జ్యోతి బాపులే

**ఘనంగా జ్యోతి బాపులే జయంతి వేడుకలు మంచిర్యాల అస్పిరెంట్ అకాడమీలో**



**మంచిర్యాల, 11,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** మహాత్మా జ్యోతిబాపూలే 199వ జయంతి సందర్భంగా మంచిర్యాలలోని అస్పిరెంట్ అకాడమీలో శనివారం ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు జ్యోతిబాపూలే సేవలను స్మరించుకున్నారు.బహుజన ముద్దుబిడ్డగా, బహుజనాల ఆశాజ్యోతిగా నిలిచిన జ్యోతిబాపూలే విద్య అనే ఆయుధంతో ప్రపంచాన్ని జయించవచ్చుని, జ్ఞానం ద్వారా సమాజాన్ని మారుస్తామని విశ్వసించిన మహనీయుడని న్యాయవాది నటేశ్వర్ అన్నారు. తన జీవిత భాగస్వామి సావిత్రిబాయి పూలేతో కలిసి విద్య అందరికీ అందించాలనే లక్ష్యంతో, ముఖ్యంగా మహిళల విద్య కోసం అనేక కష్టాలను ఎదుర్కొంటూ సమాజ సంస్కరణకు కృషి చేసిన దంపతులని ఆయన అన్నారు.ఈరోజున బహుజనులకు న్యాయం జరుగుతున్నదంటే దానికి పునాది మహాత్మా జ్యోతిబాపూలే దంపతులే అని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అస్పిరెంట్ అకాడమీ చైర్మన్ నిహార్ వర్మ, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు, రాష్ట్ర మహిళా బీసీ నాయకురాలు, హైకోర్టు న్యాయవాది పేరం అలేఖ్య కూడా పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.

# మాదకద్రవ్యాల నియంత్రణ సమాజ బాధ్యత

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 11, (ప్రజా జ్యోతి):** మాదక ద్రవ్యాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జి ల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక ఆరోగ్య వారోత్సవాలలో భా గంగా శనివారం జిల్లా కేంద్రం లో ఔషధ నియంత్రణ, హ్యాబి ట్ ఫార్మింగ్ డ్రగ్స్ వినియోగం పై స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుండి రిమ్స్ ఆడిటో రియం వరకు నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించి పాల్గొన్నారు.అనంతరం రిమ్స్ ఆడిటోరియంలో ఏర్పాటు చే సిన సదస్సులో కలెక్టర్ మాట్లా డుతూ, సమాజంలో డ్రగ్స్ ని యంత్రణ అత్యంత ముఖ్యమై న అంశమని, ముఖ్యంగా ‘అ ల్ప్రాజోలం’ వంటి ప్రమాదక రమైన హ్యాబిట్ ఫార్మింగ్ డ్రగ్స్ విషయంలో కెమిస్టులు, ఫార్మ సిస్ట్లు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వై ద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా ఇ టువంటి మందులను విక్ర యించడం చట్టరీత్యా నేరమ ని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామ ని హెచ్చరించారు. చిన్నపాటి జలుబు, దగ్గుకు నేరుగాయాం టీబయాటిక్స్ వాడకూడదని, షెడ్యూల్ హెచ్, హెచ్1 మందులను డాక్టర్ల సలహా మేరకే తీసుకోవాలని సూచించారు. లేనిపక్షంలో భవిష్యత్తులో ఏ మందులు పని చేయని పరిస్థి తి వస్తుందని వివరించారు. రి మ్స్, మెడికల్ కళాశాల ప్రాంగ ణాల్లో సింథటిక్ డ్రగ్స్, గంజా యి వంటి మత్తు పదార్థాల వి నియోగంపై నిఘా ఉంచాలని హెచ్ఓడీలను ఆదేశించారు. మత్తుకు బానిసైన విద్యార్థుల కు కౌన్సెలింగ్ ఇచ్చేందుకు డీ-అడిక్షన్ సెంటర్లను ఉపయో గించుకోవాలని సూచించారు. అత్యధిక మోతాదులో మం దులు వాడటం వల్ల కిడ్నీలు, లివర్ వంటి అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉందని, దీనిపై గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పిం చాలని వైద్య సిబ్బందిని కోరా రు. మందుల దుకాణాల్లో క్యూఆర్ కోడ్ విధానం ద్వారా మందుల దుష్ప్రభావాలను తెలుసుకునేలా వినియోగదా రులను ప్రోత్సహించాలని పే ర్కొన్నారు.ఈ సందర్భంగా ఔ షధ నియంత్రణపై వైద్యులు, ఔషద షాపుల యజమానుల తో ప్రతిజ్ఞ చేయించి, సంబంధి త పోస్టర్ లను కలెక్టర్ ఆవి ష్కరించారు.ఈ కార్యక్రమం లో రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రా థోడ్, డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్, డ్రగ్ ఇన్స్పెక్టర్ శ్రీలత, ఎస్ఐ సందీప్, మెడికల్ అసో సియేషన్ ప్రతినిధులు, వైద్య లు, నర్సింగ్ సిబ్బంది, మెడిక ల్ విద్యార్థులు పాల్గొన్నారు.




# అడవి పందుల బీభత్సం చేతికొచ్చిన జొన్న పంట నేలమట్టం

**-కన్నీరుమున్నీరవుతున్న రైతు**

**నేరడిగొండ ఏప్రిల్ 11:ప్రజాజ్యోతి :** పెట్టుబడి పెట్టి, శ్రమించి పండించిన పంట కళ్లముందే నాశనమవడంతో ఆ రైతు గుండె పగిలింది. అడవి పందుల గుంపు దాడిలో ఎకరం జొన్న పంట పూర్తిగా ధ్వంసమై, నోటికాడి కూడు నేలపాలైన ఘటన కుప్టి గ్రామ శివారలో చోటుచేసుకుంది.ఘటన వివరాల్లోకి వెళ్తేకుప్టి గ్రామానికి చెందిన మేకల దశరథ్ అనే రైతు తనకున్న నాలుగు ఎకరాల పొలములో రెండు ఎకరాల జొన్న సాగు చేశారు. పంట బాగా పండటంతో మరో వారం పది రోజుల్లో కోతలు కోసి ఇంటికి తెచ్చుకుందామనుకున్న తరుణంలో అడవి పందులు విరుచుకుపడ్డాయి. రాత్రికి రాత్రే పంట పొలంలోకి చొరబడిన పందుల మంద, జొన్న చేనును తొక్కి, కొరికి పూర్తిగా నేలమట్టం చేశాయి.మరికొద్ది రోజుల్లో చేతికి వస్తుందనుకున్న పంట ఇలా అడవి పందుల పాలవ్వడంతో రైతు దశరథ్ కన్నీరుమున్నీరవుతున్నారు. “అప్పులు చేసి, ఎంతో కష్టపడి సాగు చేశాను. చేతికి అందివచ్చే సమయంలో ఇలా జరగడం కోలుకోలేని దెబ్బ తీసింది” అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అటవీ శాఖ అధికారులు మరియు ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి, ధ్వంసమైన తన పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆయన కోరుతున్నారు. జరిగిన నష్టానికి తగిన పరిహారం అందించి, తనను ఆదుకోవాలని బాధితుడు వేడుకుంటున్నాడు.

